సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి : మాజీమంత్రి ముత్తంశెట్టి

విశాలాంధ్ర - కొమ్మాది : జీవీఎంసీ 7వ వార్డు 67 సచివాలయం పరిధిలో స్వతంత్రనగర్, ప్రియదర్శిని కాల నీలలో గడపగడపకు వైయస్సార్ సీపీ. కార్యక్రమాన్ని 7వ వార్డ్ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివ రిస్తూ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి) హాజరయ్యారు. ఈ సంద ర్భంగా భీమిలి శాసన సభ్యులు అవంతి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు చేరువ చేయాలని, స్థానిక కాలనీలలో సి.సి.రోడ్లు, డ్రైనెజ్లు, త్రాగునీరు, విద్యుత్, ఎటువంటి మస్యలు లేకుండా మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఆ అభిమానంతోనే మధుర వాడ ప్రజలు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యునిగా అభిమానం చూపిస్తూ ఆశీర్వది స్తున్నారని, విపత్కర పరిస్థితులలో కుడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి వెనుకాడ కుండా రాష్ట్ర అభి వృద్ధిని కాంక్షిస్తూ ముందుకు వెళ్తున్నారని, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి స్ఫూర్తితో భీమిలి నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఇన్నికోట్లతో అభివృద్ధి పనులు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపి స్తు న్నామని, పేద వాడికి సంక్షేమ పథకాలు అమలకు నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-2 కమీషనర్ బొడ్డేపల్లి రాము, 5వ వార్డ్ మాజీ కార్పొరేటర్ హనుమంత రావు, పిళ్ళసూరిబాబు, పిళ్ళ కృష్ణమూర్తి పాత్రుడు బంగారు ప్రకాష్, కుడితి రామారావు, అల్లాడ లింగేశ్వరరావు, మొజ్జడ రమణ మూర్తి, నగర కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి లోహిత్, 7వ మహిళ అధ్యక్షురాలు చేకూరి రజిని, తమ్మినేని వరలక్ష్మి, మామిడి వరలక్ష్మి, జే.ఎస్.రెడ్డి, పసుపులేటి గోపి, వందిరి ఆదిలక్ష్మి, ఉగ్గినగరాజు, మీసాల అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలపై అఖిలపక్ష సమావేశం

విశాలాంధ్ర - అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతాంగానికి సంబంధించి మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు, సాగునీరుకి సంబంధించిన గ్రోయిన్ మరమ్మత్తులు, సాగునీరు, తాగునీరు అందించే పోలవరం ఎడమ కాలువ, బాబు జగజ్జీవన్‌రావు సృజల స్రవంతి ప్రాజెక్ట్ తదితరవిష యాలపై తెలుగుదేశం పార్టీ ఇంఛార్జిలు నాయకులతో సంప్రదించి త్వరలో అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేస్తామని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు తెలిపారు. శనివారం టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచారంలో జగన్ రెడ్డి వైసీపీ అధికారంలోకి వస్తే విశాఖ ఉమ్మడి జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీ కరణ చేసి రైతులు చిరునవ్వుతో ఆనందంగా జీవించే విధంగా మాట ఇస్తున్నానని ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నాలుగో సంవత్సరం దగ్గర పడుతున్న షుగర్ ఫ్యాక్టరీలు ఊసే లేదని వివి రమణ షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి సిద్ధం చేశారని విలువైన భూమిని సుమారు 350 కోట్లు పైబడిన ఆస్తిని కాజేయడానికి పరిశ్రమల మంత్రి గుడివాడ అమరనాథ్ ప్రయత్నాలు ముమ్మరం చేశారని అమర్నాథ్ ఆటలు సాగనివ్వబోమని హెచ్చరించారు. అనకా పల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతన్నకు వైసిపి ప్రభుత్వం అమర్నాథ్ కుట్రలను వివరించి బట్టబయలు చేస్తామని నాగ జగదీష్ అన్నారు. సమావేశంలో పార్ల మెంట్ కార్యదర్శి మల్ల గణేష్ తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెహరాకు ఘన సత్కారం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు వెంకటాపురం శ్రీ వేమన సేవా సంఘం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను బెహరా బెహరా అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పిట్ట పైడిరాజు, ప్రధాన కార్యదర్శి నీలాపు శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షులు సీరపు అప్పారావు, ఉపాధ్యక్షులు సీరపు శంకర్రావు, జాయింట్ కార్యదర్శి నీలాపు లోకేష్ రెడ్డి, క్యాషియర్ మద్ది రమేష్ రెడ్డి, కాకి శంకర్రావు, నీలాపు మహాలక్ష్మి, సాడి కనకరాజు, కాకి అప్పారావు, నీలాపు బాలు బస కోటి, పాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కటుంబానికి అండగా టీడీపీ..!

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి జోన్ 3వ వార్డు గొల్లవీదిలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో వెంపాడ పద్మ ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే ఈ సంఘటన నేప థ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల సహాయ సహకారాలతో బాధి తులకు నిత్యావసర వస్తువులు, బట్టలు, కొంత నగదు తెలుగుదేశం పార్టీ భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు చేతుల మీదుగా ఇచ్చి ఆదుకున్నారు. ఎవరైతే బాధిత కుటుంబాల వారు ఉన్నారో వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడ రాజబాబు అన్నారు. వారికి పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, ఇతర సహాయ సహకారాలతో ఆదుకోవాలని, ఈ విషయమై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార, యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, ఆర్గనై జింగ్ సెక్రటరీ కొక్కిరి అప్పన్న, సీనియర్ నాయకులు గండిబోయిన పోలరాజు, డింగి సత్యన్నారాయణ, కంచెర్ల కామేష్ పాల్గొన్నారు.

దివ్యంగుల్లో మానసిక ధైర్యం నింపాలి

విశాలాంధ్ర - హుకుంపేట : దివ్యంగుల్లో మానసిక ధైర్యం నింపాలని స్థానిక ఎంఈఓ రామచంద్రరావు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆద్వర్యంలో శనివారం మండల కేంద్రాంలోని భవిత కేంద్రాం వద్ద అంత ర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేప థ్యంలో విధ్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతు దివ్యాంగుల చిన్నారుల సంరక్షణ ఓ సామజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. భవిత కేంద్రాల ద్వారా వారి సంక్షేమానికి విధ్యాశాఖ ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి చిన్నతల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న గృహాలు వెంటనే పూర్తి చేయాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర - కోటవురట్ల : మండలంలో చేపడుతున్న జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం తహసిల్దార్ జానకమ్మ తో కలిసి ఆయన పాముల వాక, బోడపాలెం గ్రామాల్లో జరుగుతున్న జగనన్న కాలనీలా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. జగనన్న కాలనీలు మంజూరైన వారంతా సకాలంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, ఇనుము, ఇతర సామాగ్రిని సరఫరా చేసి ఇల్ల నిర్మాణాలను పూర్తి చేయవలసిన బాధ్యత హౌసింగ్ సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం జగనన్న లే అవుట్లను పరిశీ లించారు. ఇంకా ఇంటి నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి వారికి గల ఇబ్బం దులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కరుణ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, వెలుగు ఏపీఎం, పాములవాక ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఆర్ఐ, విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'జయహో బీసీ మహాసభ' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విజయ వాడలో ఈ నెల 7న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహెూ బీసీ - వెనుకబడిన కులాలే వెన్నెముక' సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం విశాఖ ఉత్తర నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, వికేపి చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్య క్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, బీసీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయిలు ప్రారంభం

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి కార్యక్రమాన్ని యల మంచిలి ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) శని వారం యల మంచిలి మండలం తురంగలపాలెం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో ప్రతీ ఇంటికి మంచినీరు అందించేందుకు ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ రక్షణ మంచినీటి పథకం ద్వారా రూ.15 లక్షలు ఖర్చు చేసినందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీ ఎస్.ఉమ,గ్రామ సర్పంచ్ సి.హెచ్. శాంతి, ప్రభుత్వ అధికారులు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం జరిగే వరకూ పోరాటం : గంగరాజు

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలో గల మారుమూల రొంపల్లి పంచాయితీ లో గల గిరి శిఖర గ్రామాలైనబూరుగ చిన్న కోనెల గ్రామాల గిరిజనులకు న్యాయం జరిగే వరకూ తాను వారి పక్షాన పోరాటం చేస్తానని జిల్లా ప్రాదేశిక సభ్యులు సభ్యుడు గంగరాజు అన్నారు. ఆయా గ్రామాలలో శనివారం రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి అయా గ్రామాలలో 200 మంది వరకు జనాభా ఉండగా సుమారుగా 100 ఎకరాల వరకు భూములు ఉన్నాయని వీటిని కొందరు బడా బాబులు వారి పేర్లపైకి రిజిస్ట్రేషన్లు చేసుకొని స్థానిక రైతులను భూములు ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తేటతెల్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శంకరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లన్న, రొంపల్లి సర్పంచ్ చిరంజీవి, సంఘం కార్యదర్శి జన్ని సుబ్బారావు, సిపిఎం నాయకులు మామిడి కృష్ణ, ఉప సర్పంచ్ల పైడిపల్లి సింహాద్రి, వార్డు మెంబర్లు అప్పలరాజు, సింహాచలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేసిన ఘనత వైసీపీదే : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్. రాయవరం : బీసీలకు నాయ్యం చేసిన ఘనత వైసీపీదే అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శనివారం జయహెూ బీసీ మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బిసిలకు ప్రభుత్వం, పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నెల 7 తేదీన విజయవాడలో జరిగే జయహెూ బిసి మహాసభ విజయవంతం చేయాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని అన్నారు.

దివ్యాంగులకు అంతా చేయూతనివ్వాలి

విశాలాంధ్ర - మల్కాపురం : దివ్యాంగులకు అంతా చేయూతనివ్వాలని, వారి అభివృద్ధికి కృషి చేయాలని 61వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కొణతాల సుధ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వ ర్యంలో శనివారం ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ వారికి ఎటువంటి సదుపాయాలనయినా ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న 62వ వార్డు కార్పొరేటర్ శ్రీ బళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు కోరాడ ప్రభాకర రావు, వై.యస్. ఆర్. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ దాడి సత్యనారాయణ, శ్రీమతి స్వప్న, అప్పల రెడ్డి, సంతోష్, అంజలి, రాంబాబు, నూకరాజు రవి, శంకర్, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మరియు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

11న రోటరీ ఆధ్వర్యంలో రన్ టు రీడ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం, రోటరీ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా ఈ నెల 11వ తేదీన బీచ్‌రోడ్‌లో విద్య, మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తూ 10కె, 5కె రన్‌ను నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన టీ షర్ట్‌లను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సమాజ ప్రగతికి అత్యంత ఆవశ్యక అంశాలుగా విద్య. మహిళా సాధికారత నిలుస్తున్నాయన్నారు. వీటి ప్రాధాన్యతను గుర్తించి, ప్రాచుర్యం కల్పించే విధంగా రోటరీ సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాల న్నారు. రోటరీ ఇనిస్టిట్యూట్ చైర్మన్ సి.హెచ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు 20 దేశాలకు చెందిన వెయ్యిమంది ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ పాల్గొనే అంతర్జాతీయ రోటరీ సమావేశానికి విశాఖపట్నం ఆతిథ్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో 10కె రన్ చైర్మన్ ఓలివనన్, సమన్వయకర్తలు కంటిపూడి వెంకటేశ్వర రావు, సురేఖ పట్నాయక్, ప్రసాద్ పట్నాయక్, కాళీ ప్రసాద్, జీజ పాల్గొన్నారు.

వైసీపీ పాలనతో రాష్ట్రం అధోగతి : పాంగి

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వ పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని, మరల తెలుగుదేశం అధినేత చంద్రబాబు సీఎం అయితేనే తప్ప రాష్ట్రం భవిష్యత్తులో బాగుపడుతుందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్య దర్శి పాంగి శాస్త్రబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన ఇదేం ఖర్మ కార్యక్రమం విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పాంగి శాస్త్రబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేలా కార్యకర్తలందరూ పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిడిపి నిరంతరం పనిచేస్తుందని అన్నారు.



శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం జిల్లా

ఆర్.సి.నెం. సి3 4020/2020, తేది. 3.12.2022

ఫోన్ నెం. 9885054588, 9160969755

తాత్కాలిక బహిరంగ వేలం ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది. 05.12.2022 ఉదయం గం॥ 11.00లకు కొండ దిగువ దేవస్థానం కార్యాలయం నందు అనగా (తేది. 06.12.2022 నుండి తేది. 31.12.2022 వరకు) 26 రోజులకు ఈక్రింది తెలిపిన వివిధ లైసెన్సు హక్కునకు తాత్కాలిక బహిరంగ వేలం నిర్వహించబడును.

1) సెల్ ఫోన్స్ మరియు కెమెరాలను భద్రపరచుకొనుటకు 2) సామాన్లు (క్లాక్ రూమ్) భద్రపరచుకొనుటకు 3) శ్రీ స్వామివారి కొండపైన మరియు కొండ దిగువ భక్తులకు బండ్ల ద్వారా ఐస్‌క్రీమ్ విక్రయించుకొనుటకు.

సం/- త్రినాథరావు
కార్యనిర్వహణాధికారి

సీఐటీయూ జిల్లా ప్రథమ మహాసభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - అరకులోయ : పాడేరు కేంద్రంగా 2022 డిసెంబర్ 20, 21 తేదీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రథమ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు అరకులోయ మండల కమిటీ గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో కార్మిక పోరాటాల రథసారధి సిఐటియు ప్రథమ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రమైన పాడేరులో జరుగుతున్నాయని, ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన అన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, స్కీమర్కర్లైన అంగన్వాడి, ఆశ, మిడ్ డే మిల్స్, వివోఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే డైలీ వేజ్, క్యాజువల్ కార్మికులకు పని భద్రత ఇవ్వాలని, ఆటో మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే వాహనచట్టాన్ని రద్దు చేయాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అరకులోయ మండల అధ్యక్ష కార్య దర్శులు ఎస్. ప్రభుదాస్ జి.భగత్రం సిఐటియు మండల నాయకులు మగ్గన్న, సింహాద్రి, గోకుల్ అంజలి చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు

ప్రవేశ టికెట్లు వసూలుకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : పారిశుధ్యం కారణంతో చాపరాయి జలపాతంలో పర్యాటకులను అనుమతులు ఇవ్వకుండా ప్రవేశ టికెట్ల రుసుములను నిలిపివేయడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతు న్నామని చాపరాయి టెండర్ పాటదారుడు కే.భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన టెండర్ పాటలో రూ 30 లక్షల రెండు వేలకు పాట పాడడం జరిగిందన్నారు. ఏడాది పాటు ప్రవేశ టిక్కెట్లు, తోపాటు వాహనాల పార్కింగ్ టికెట్లను వసూలు చేసుకోవాల్సి ఉందన్నారు. టెండర్ నిధులతో అధికారులు చాపరాయిలు అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులు కూడా చేపట్టాల్సి ఉంది. కానీ టెండర్ పాట నిర్వాహకులకే పారిశుధ్య పనులు తోపాటు ఇతర అభివృద్ధి పనులు చేయాలని అధికారులు చెప్పడం బాధాకరమన్నారు. ప్రస్తుతం హైవే రోడ్డు నిర్మాణం జరుగు తుండడంతో ఇక్కడ పర్యాటకులు కూడా తక్కువగా సందర్శిస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతు న్నామని, దీనికి తోడు పారిశుధ్యం కారణంతో ఉన్నతాధికారులు గత మూడు రోజుల నుంచి చాపరాయి తెరవకుండా మూసివేయడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి చాపరాయి నిర్వహణలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అక్రమ అరెస్టులు తగదు : ధర్మన్న పడాల్

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం వీజీ మాడుగుల గ్రామంలో సీదారి సూరిబాబు అనే వ్యక్తి పాడేరు మండలం డోక్సూరు పాఠశాలలో చదువుతూ అనారోగ్యం కారణంగా ఉపాధ్యాయులు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా వారు ఊరికి పంపించడం వల్ల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ మృతికి సంబంధించి గిరిజన సంఘం మండల కార్యదర్శి జగ్గం దొర దినబంధు మృతి చెందిన కుటుంబానికి పరా మర్శించడానికి వెళుతుండగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి నిర్బంధించి చేసిన తప్పును ప్రభుత్వం కప్పిపుచ్చుకునే దానికి గిరిజన సంఘం నాయకులు ఎక్కడ నిజాలు బయటపెడతారు అని భయంతో ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించింది. దీనికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన గిరిజన సంఘం మండల కార్యదర్శి దీనబందును వెంటనే విడుదల చేయాలని సీదారి సూరిబాబు మరణానికి కారణమైన సిబ్బందిని అరెస్టు చేయకుండా గిరిజన సంఘం నాయకుల్ని అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



విశాలాంధ్ర - ఆనందపురం : పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆనందపురం మండల ఉపాధ్యక్షులు పాండ్రంగి శ్రీను పేర్కొ న్నారు. వాతావరణ కాలుష్యం నివారణపై సాయి గణపతి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీను మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం కాలుష్యంతో కూరికిపోయిందన్నారు. ఆరోగ్యం విషయంలో వాతావరణ కాలుష్యం ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా సాయి గణపతి కళాశాల విద్యార్థులు గిడిజాల నుండి నీల కుండీలు జంక్షన్ వరకు బ్యానర్లతో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాయి గణపతి ప్రిన్సిపాల్ ప్రదీప్ వర్మ, ఎన్ఎస్ఎస్ పీఓ అనీల్, పిడి వెంకట్, స్థానిక నాయకులు లంక రాంబాబు, కోరాడ వెంకటరమణారావు, రౌతు శ్రీను, పల్ల దుర్గ, కోరాడ గిర్రాజు, సాయి గణపతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్లను నిర్మించుకోవాలి

విశాలాంధ్ర - నాతవరం : జగనన్న కాలనీలో ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని మండల ప్రత్యే కాధికారి ఎం.రోజారాణి తెలిపారు. శనివారం మండలంలో గునుపూడి, పికె.గూడెం, జగ్గంపేట గ్రామాలలో జగనన్న లేఅవుట్లను ఆమె పరిశీలించారు. గునుపూడి గ్రామానికి చెందిన గ్రామస్థులు ఎవరూ ఇల్లు నిర్మించలేమని, గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో స్థలాలు ఇవ్వడం వలన కట్టుకోలేమని తేల్చి చెప్పారు.

బీకేఎం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



విశాలాంధ్ర - దేవరాపల్లి : డిసెంబర్ 10న విజయవాడలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ బహుజన కళామండలి 25వ రాష్ట్ర మహా సభను జయప్రదం చేయాలని బహుజన కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కాటపల్లి అప్పారావు కోరారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం సభ్యుల సమక్షంలో శుక్రవారం మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ మహాసభ డిసెంబరు 10న శనివారం ఉదయం 9 గంటలకు నుంచి కలేకూరి ప్రసాద్ ప్రాంగణం మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు ఉల్లి దేముళ్ళు, కాటపల్లి అప్పారావు (ఐకెపి) సబ్బవరపు శివశంకర్,కాటపల్లి నాగభూషణం, ఉల్లి చింతాలు, ఉల్లి గురువులు, మురళి, ఈశ్వరరావు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల మానవత్వంతో మెలగాలి : ఎంపీపీ

విశాలాంధ్ర - యలమంచి : దివ్యాంగులకు అవకాశం ఇస్తే సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు మనోధైర్యంతో ముందుకు సాగుతారు అన్నారు. శనివారం నాడు పట్టణ రైల్వే స్టేషన్ రోడ్‌లో గల భవిత కేంద్రమైన దివ్యాంగుల పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వానికి ఎంపీపీ బోదెపు గోవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి అవిటితనం, మనిషిలోని ధైర్యానికి, విజయానికి ఆటంకం కాదని, సాధించాలనే తపన ఉండాలి కాని అందుకోలేని లక్ష్యం లేదన్నారు. శరీరంలోని ఏ భాగమైనా సరే విక లాంగ త్వంతో కూడి ఉందనీ బాధ పడకుండా తనలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీస్తే అందుకుబోయే విజయం ఒక అధ్బుతమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విశ్వనాథం, స్టేషన్ స్కూల్ ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రక్షించుకునేందుకు కలిసి రండి



విశాలాంధ్ర - పెందుర్తి : వైసీపీ పాలనలో అన్ని విధాల నష్ట పోయిన రాష్ట్రాన్ని రక్షించుకు నేందుకు కలిసి రావాలని మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలం లోని ఎస్ఆర్ పురం గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. మండల పార్టీ అధ్యక్షుడు కరకదేముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు ముందుగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి జగన్ పాలనలో ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో బండారు మాట్లాడుతూ నిత్యవసర ధరలను ఇష్టానుసారం పెంచేశారని, నిరుద్యోగులను నట్టేట ముంచారని, రోడ్లను ధ్వంసం చేశారని మండిపడ్డారు. అప్పులు ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సి ఉందని ఉద్బోదించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రెడ్డి నారాయణ రావు టిడిపి సీనియర్ నాయకులు అవగడ్డ అప్పలనాయుడు పీలా జితేంద్ర మాజీ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - రావికమతం : కొత్తకోట జగనన్న కాలనీ లేఔట్ నందుగృహ నిర్మాణ లబ్ధిదారులను శనివారం చైతన్య పరిచే కార్యక్రమం నిర్వహించ బడింది. కొత్తకోట జగనన్న కాలనీలో 236 మందికి గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాలు అందించిన నేపథ్యంలో ఇంత వరకు దాదాపుగా వందమంది మాత్రమే గృహ నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేసు కున్నారని మిగతా లబ్ధిదారులు అందరు కూడా వీలైనంత తొందరలో గృహ నిర్మాణానికి అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. లేని యెడల గృహ నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల గురించి ప్రభుత్వం పునరా లోచించవలసి వస్తుందని తెలియ జేశారు. వీరందరికీ కూడా ప్రభుత్వపరంగా అందించే ఇసుక , సిమెంటు, ఐరన్, నగదు, దసల వారీగా ప్రతి ఒక్క లబ్ధిదారులకి అందజేయడం జరుగుతుందని అంతేకాక అందుకు అవసరమైన టెక్నికల్ సపోర్టు అన్ని విధాల అందించ బడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ స్పెషల్ ఆఫీసర్ సుబ్బారాయుడు ఎమ్మార్వో ఉమామహేశ్వరరావు, ఎంపి వెంకన్న బాబు, హౌసింగ్ జేఈ రామచంద్ర, పంచాయతీ రాజ్ జేఈ సుమతి, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవ, సంబంధిత అధికారులు అందరూ పాల్గొన్నారు.



వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విశాలాంధ్ర - పరవాడ : వైసీపీ అవలంభి స్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు, కార్య కర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. వెన్నెలపాలెంలో శనివారం ఆయన 'ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి' కార్య క్రమాన్ని ప్రారంభిం చారు. ఇందులో బాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని కర పత్రాలు పంచారు. ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెన్నెల అప్పారావు, పైలా సన్యాసిరావు, గొంప మారు నాయుడు, పైల వరలక్ష్మి, పైల ప్రసాద్, బండారు వీరనాయుడు.పైల రమణాజీ, లోకిరెడ్డి అభి నాయుడు తదితరులు పాల్గొన్నారు. దేశపాత్రుని పాలెంలో; జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్య క్రమాన్ని వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ శనివారం ప్రారంబించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు మచ్చ శివకుమార్, యూనిట్ ఇన్చార్జిలు కరణం అప్పారావు, ఎర్ర కోటేశ్వరరావు, బూత్ కన్వీనర్లు రామకృష్ణ, జనార్ధన్, గుర్రం రాజు, వార్డు కార్యదర్శి బొబ్బరి సూర్య, కోశాధికారి పివిఎన్ మూర్తి, నాయకులు పప్పు కోటేశ్వరరావు, కర్రీ రామ నాయుడు ఉన్నారు.

అవంతి కళాశాలలో ఇండక్షన్ మీట్

విశాలాంధ్ర - మాకవరపాలెం : స్థానిక అవంతి కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఇండక్షన్ మీట్ కార్యక్రమాన్ని శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపి డాక్టర్ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ విద్యాదానం అన్ని దానాలలో గొప్పదని అవంతి కళాశాల స్థాపించడం ద్వారా గ్రామీణ ప్రాంత యువకులను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారని కళాశాల వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును అభి నందించారు. తల్లిదండ్రులకు పిల్లలపై వారి భవిష్యత్‌పై ఆశలు ఉంటాయని పిల్లలు అవి గుర్తెరిగి జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బట్టీపట్టి చదవడం ద్వారా మార్కులు సాధించగలం కానీ విజయ జ్ఞానాన్ని పెంపొందే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రముఖ సంస్థలలో ఉద్యోగం సాంపాదించాలంటే ఆంగ్ల బాష నుందు మంచి ప్రావీణ్యం సంపాదించుకోవాలని తెలిపారు. ఇమేజ్నీపేట్ జీఎం జీ.దీపక్ ఖాదరి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కలలు కనండి కానీ కలలను సాకారం చేసు కునేందుకు మన ఆలోచనలు వినూత్నంగా ఉండాలన్నారు. ఇండియన్ ఆర్మీ సభేదర్ రాజేష్‌కుమార్‌బట్ మాట్లాడుతూ దేశ రక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే భారత ప్రజలందరూ సుఖంగా జీవించగలుగుతారన్నారు. దేశ భద్రత కోసం యువత ఎన్సిసి వంటి సంస్థల్లో చేరాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత న్యూజిలాండ్‌లో హెచ్‌ఎల్ఎల్ సిస్టంకు వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్న రవి మాట్లాడుతూ తాను అవంతి పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నానని అప్పటి ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలు తన జీవితంలో ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు మాట్లాడుతూ చక్కటి వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మంచి విద్యను అందించడం ద్వారా లతమ కళాశాల మంచి ఇంజనీర్లను తయారు చేస్తుందన్నారు. తమ పూర్వ విద్యార్థి రవి వంటి వారు ఎంతో మంది ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుండి ప్రారంభించిన ఎన్‌సిసి యూనిట్ 13వ ఆంధ్రా బెటాలియన్ ఆర్మీ వింగ్‌కు అనుబంధంగా అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. సోషల్ మీడియా సెలబ్రిటీస్ ఐకానిక్ యాంకర్ రెడ్డి నాని ఆధ్వర్యంలో సంగీత విభావరి విద్యార్థినీ విద్యా ర్థలకు అలరించింది. అనంతరం కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : యలమంచిలి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ శాసన సభ్యులు యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అంశాల పై చర్చ జరిగిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యంగా విద్య,వైద్య వ్యవస్థలకి ప్రాధాన్యత ఇచ్చి అనేక విధాలుగా ప్రణాళికలను రూపొందిస్తున్నారని సర్వ సభ్య సమావేశాలను ప్రజాప్రతినిధులంతా సమస్యా పరిష్కార సాధనాలుగా ఉపయో గించుకుని తమ గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా అధికారులకు తెలియజేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని,అలా పరిష్కారం దొరకని యెడల ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించే హక్కు సైతం ప్రజాప్రతినిధులకు ఉందని తెలుసుకోవాలన్నారు . ఎమ్మార్వో రాణి అమ్మాజీ మాట్లాడుతూ యలమంచిలి మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు తెలియ జేసిన సమస్యలను అధికారులు సకాలంలో పూర్తి చేయాలని తద్వారా ప్రజల్లోకి ప్రభుత్వంపై మంచిగా సంకేతం వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఇంచార్జ్ ఎంపిడిఓ జి.ప్రసాద్ రావు, వైస్ ఎంపిపి లు శేషు, ఉమ,, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నియోజకవర్గ, గ్రామ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అల్లూరి యువజన సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : 'విప్లవ జ్యోతి' అల్లూరి సీతారామరాజు పట్టుబడిన మంప గ్రామంలోని అల్లూరి స్మారక మందిరంలో స్వాతంత్ర్య సమరయోధులు, అల్లూరి అనుచరులు గంటందొర, మల్లుదొరల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. మంప అల్లూరి స్మారక మందిరాన్ని అభివృద్ధి చేయడానికి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కృషి చేస్తుందన్నారు. శనివారం జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో పేద గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరభద్రరావు తదితరుల చేతులు మీదుగా 100 మంది పేద గిరిజన వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, సహాయ కార్యదర్శి మాకాడ బూరుగులయ్య, రేవళ్ళ పంచాయితీ సర్పంచ్ గదుతూరి వెంకటలక్ష్మి, అనిమిరెడ్డి అప్పలకొండ, గొల్లపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

స్పిరిట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం : ఎలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మరియు ఆనంద్ కుమార్ సోదరిలి శనివారం పారిశ్రామిక ప్రాంతంలో స్పిరిట్ ఆఫ్ యూనిటీ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రార్థన సహవాస సంఘం "(చర్చ్) త్రినాధపురం దగ్గర జరిగిన లిక్రిస్మస్ వేడుకలకు ఆదారి ఆనంద్‌కుమార్, సమన్వ యకర్త, విశాఖ పశ్చిమ నియోజకవర్గంలి వారిని ఆహ్వానించగా, ఆయన అందుబాటులో లేనందున వారి ప్రతినిధిగా పిల్ల రమాకుమారి హాజరవడం జరిగింది. మర్రి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ శుభాకాంక్షలు ప్రజలందరికీ తెలుపుతూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆ యేసుక్రీస్తు మీ అందరి మనసులో నిమగ్నై ఉండాలని తెలిపియున్నారు, ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత వివిధ చర్చిల పాస్టర్లు, క్రీస్తు సంఘాల సభ్యులు పాల్గొని ఏసు క్రీస్తు కీర్తనలు సమాజానికి క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు శాంతి ప్రవచనాలను సమాజంలో మానసిక ఒత్తిడి ఉపశమనం కోసం భక్తి భావం పెరగాలని ఆకాంక్షించి, ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలని ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత వార్డులు కార్పొరేటర్లు బల్ల లక్ష్మణరావు గుండప్ప నాగేశ్వరరావు పివి సురేష్ కొణతాల సుధా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే ఎల్పీఎం పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - పెందుర్తి : మండలంలోని రాజయ్య పేట పంచాయతీలో సమగ్ర భూ సర్వే ఎల్పిఎం పట్టాలు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిప్ రాజు మాట్లాడుతూ 100 సంవత్సరాలు క్రితం భూ సర్వే జరిగిందని తర్వాత ఏ ప్రభుత్వం సాహసం చేపట్లేదని పేర్కొన్నారు. ఈ భూ సర్వే సాధ్యం కాదని చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారని, అసాధ్యం కానిది అంటూ ఏది ఉండదని సీఎం జగన్మోహన్ రెడ్డి నిరూపించారని తెలిపారు. భూ సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతాయని అన్నారు. జాయింట్ కలెక్టర్ విశ్వనాథం మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే డ్రోన్లు సహాయంతో చేయించామని అక్షాంశాలు రేఖాంశాల ఆధారంగా మీ భూములు ఉంటాయని పేర్కొన్నారు సరిహద్దుల్లో ఎటువంటి రాళ్ళు కూడా అవసరం లేదని పేర్కొన్నారు ఈ సర్వే వల్ల భూ రికార్డులను తారుమారు చేయడం ఎవరి వల్ల కాదని పేర్కొన్నారు ఏమైనా సందేహాలు ఉంటే సంబంధించిన అధికారులతో పరిష్కరించుకోవాలని తెలిపారు. సచివాలయంలో రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతాయని పేర్కొన్నారు బ్రిటిష్ కాలం నాటి సర్వేను మనం కొత్త విధానంలో రూపొందించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మధుపాడ నాగమణి అంజి, జడ్పిటిసి ఉప్పిలి దేవీ కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవీ సాంబ మండల పార్టీ అధ్యక్షుడు నక్క కనకరాజు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

విశాలాంధ్ర - పరవాడ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని పరవాడ తాశీల్దార్ వి.ప్రకాషరావు అన్నారు. శనివారం గొన్న కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవేర్నెస్ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఓటు హక్కు వినియోగించుకోవడం యువతకు ఎంత అవసరమో వివరించారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగే పరిణామాలు కూడా వెల్లడించారు. కళాశాల సెక్రటరీ హేమ్ చంద్ నాయుడు మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం యువత హక్కు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత గల ఓటు హక్కును వినియోగించుకుని మెరుగైన సమాజం కోసం పాటు పడాలని యువతకు పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి ఎస్ ఎన్ మూర్తి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్ల పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం నాతవరం హైస్కూల్ లోని ఎనిమిది మంది దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా ఎంఇఓ టి.అమృత కుమార్ తన జన్మదినం సందర్భంగా ఇదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని హరిత శ్యామలకు చదువు నిమిత్తం పదివేల రూపాయలు ప్రోత్సాహం అందజేశారు. అనంతరం వికలాంగులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ అమృతకుమార్‌తో పాటు వైస్ ఎంపీపీ మైనం గోపి, స్కూల్ హెచ్ఎం మృదుభాషిని, కోఆర్డినేటర్ వగ్రే స్వామి నాయుడు, కాపారపు రమణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలను విడుదల చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రెండు నెలలుగా వేత్తనాలు అందలేదని మిడ్డి మిల్స్ మండల అధ్యక్షురాలు డి .రాము పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని ఇచ్చిన వేతనాలను కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుమధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న ఆహారం విద్యార్థులు సరిగా తినకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉదయం పూట చేసిన ఆహారం పాఠశాలకు వచ్చేసరికి చల్లగా ఉండడంతో తినడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారువేడివేడిగా తయారుచేసే మధ్యాహ్న భోజనాన్ని నిర్వీర్యం చేసి అక్షయపాత్రకు ఇవ్వడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మరల పాఠశాలలోని తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు మధ్యాహ్న భోజనాన్ని మరల పాఠశాలలోని తయారు చేసే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన గల ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఎస్సీ బాలుర వసతి గృహం నుండి సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల వైసిపి అధ్యక్షులు పైల పోతురాజు, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపిటిసిలు కరక రేణుక, చెక్కా ప్రభావతి, మాజీ సర్పంచ్ కామిరెడ్డి కిత్తయ్య, వర్తక సంఘం అధ్యక్షుడు తూతిక నాగేశ్వరరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శెట్టి లచ్చబాబు, పోలిరెడ్డి రాజు, వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా నిలుద్దాం

విశాలాంధ్ర - పెందుర్తి : దివ్యాంగులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ మధుపాడ నాగమణి అంజి అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా పెందుర్తి భవిత కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లల సమక్షంలో కేకు కత్తిరించి వారికి తినిపించారు. వారితో మాట్లాడి ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో సరిపల్లి ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా శాంతి స్థూపం

విశాలాంధ్ర - జీకేవీధి : మండలంలోని పెదవలస వారపు సంతలో సిపిఐ మావోయిస్టులకు వ్యతిరేకంగా శాంతి స్థూపం వెలిసింది. మావోయిస్టు పిఎల్‌జిఎ వారోత్స వాలు ప్రారంభించుకున్న తొలి రోజే పెదవలసలో గుర్తు తెలియని వ్యక్తులు ఈ స్థూపం ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ స్థూపం వద్ద మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన గిరిజనులు, ప్రజాప్రతినిధుల చిత్రాలను ప్రదర్శించారు. మావోయిస్టుల చేతిలో మరణించిన వ్యక్తుల పేర్లను కూడా రాశారు. మావోయిస్టుల చర్యల వల్ల మా కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, మన అన్నదమ్ములను చంపిన ఈ నరరూపరాక్షసులను మన ప్రాంతంలో అడుగుపెట్టబోనివ్వమని స్థూపం వద్ద పేర్కొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - సీలేరు : మావోయిస్టు పిఎల్‌జిఎ వారోత్స వాలు సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, చింతపల్లి ఏఎస్పీ కొమ్ము ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు జీకేవీధి సిఐ అశోక్‌కుమార్, 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ బీరేంద్ర కుమార్, సీలేరు ఎస్సై రామకృష్ణ శనివారం జీకేవీధి మండలంసప్పర్ల సంతలో వాహన తనిఖీలను చేపట్టారు. పెట్రోలింగ్ చేసి క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల గురించి ఆరాతీస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

గడపగడపలో పలు వినతులు

విశాలాంధ్ర - యస్. రాయవరం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పలు వినతులు వచ్చాయి. శనివారం మండలంలో వమ్మవరం గ్రామంలో పాయక రావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పలువురు తమకు గృహ నిర్మాణం పథకం మంజూరు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే అక్కడే ఉన్న హౌసింగ్ అధికారులను పిలిచి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసి పిల్లలకు చేసిన బిరియాని రుచి చూసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ శ్రీనివాసురావు, ఎఈలు దుర్గశంకర్, శ్రీనివాస్, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, దొసప్రాతుని హనుమంతరావు, ఉద్దడం సూర్యనారాయణ, డి. సందీప్, పినపాత్రుని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హుకుంపేట : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లో ఈనెల 20, 21 న జరగనున్న సిఐటియు మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ఉద్యోగులు, కార్మికులు తో కలిసి తమ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మండల వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు మాట్లాడుతూ కార్మికులకుకనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ కంపెనీలు ప్రైవేటీకరణ ఆపాలని,ప్రభుత్వ ఉద్యోగుల కు పాత పెన్షన్ స్కీమ్ ఓ.పీ.ఎస్ విధానం అమలు చేయాలని,పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. జరగనున్న సభకు కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సొంటేన హైమవతి, కార్మికులు, ఉద్యోగులు వాసు, శ్రీను, కొండలరావు, ప్రసాద్, రాజాంనాయుడు, పోతురాజు నాయుడు, శ్రీదేవి, శాంతి, చిన్నారావు, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

రామ్‌కీ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ : పెద్దల అనుభవాల్ని గ్రంథస్థం చేయాల్సిన అవసరం ఉందని, అవే రేపటి పౌరులకు పాఠ్యాంశాలుగా ఉపయోగపడతాయని రామ్‌కీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.వి.రామిరెడ్డి అన్నారు. శనివారం అనకాపల్లి మండలం సుందరయ్యపేటలో గల హృదయశాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, మహిళలకు రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరలు పంచారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ పెద్దలు జీవితంలో ఎదుర్కొన్న సంక్లిష్ట పరిస్థితులు, సంతోషకర సందర్భాలను రికార్డు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఉచిత సేవలందిస్తున్న వృద్ధాశ్రమం నిర్వాహకులను అభినందించారు. అక్కడ వంటమనిషిగా పని చేస్తున్న మహిళ భర్తకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న రామిరెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామంలోని దయ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి పిల్లలకు కూడా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కనుమెట్ట శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కొల్లి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ మ్యాక్స్ పర్యవేక్షకులు రాజేశ్వరి పాల్గొన్నారు.

గొల్లల ఎండడాలో విషాదం....

పని చేస్తూ ఇద్దరు కూలీలు మృతి...

విశాలాంధ్ర - పీఎం పాలెం : గొల్లల ఎండాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంటి నిర్మాణం కోసం 30 అడుగుల గొయ్యి తవ్వు తుండగా మట్టి జారీ పోవడంతో ఇద్దరు కూలీలు మృతి సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఎండడా కు చెందిన జి.గోవింద్, విజయనగరం జిల్లా కు చెందిన అల్లు తిరుపతి గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఎంకే గోల్డ్ కోస్ట్ నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణం గానే ఈ ప్రమాదం సంభ వించిందని మృతుల బంధువులు ఆరోపించారు. మృతదేహాలను కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరగడంతో ఈ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తుందని మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మాకవరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్య క్రమంలో ఎంపిపి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు పింఛన్‌లు పెంచి వారిని ఆదుకుంటున్నారన్నారు. ఎంఇఓ కె.నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయం అందుకొని దివ్యాంగులు అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బి.అచ్యుతరామయ్య మాట్లాడుతూ ఇలాంటి చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల వైస్ ఎంపిపి ఆర్.లక్ష్మీ మాట్లాడుతూ దివ్యాంగులకు సమాజంలో గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం ముగ్గురు విద్యార్థులకు వీల్‌చైర్లు, ముగ్గురు విద్యార్థులకు వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు జి.హరిబాబు, బొద్దు గోవింద, రాజుబాబు, యూత్ ప్రెసిడెంట్ శ్రీను, ఎపిటిఎఫ్ అధ్యక్షులు ఎన్.శ్రీరామ్మూర్తి, చక్రవర్తి, పి.ఆదినారాయణ, ఎం.శేషగిరిరావు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పులి బులోకరెడ్డి చిరస్మరణీయుడు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : స్టీలుప్లాంట్ నిర్వశిత సంఘం నాయకుడు స్వర్గీయ పులి బులోకరెడ్డి చిరస్మరణీయుడు అని ఆయన చేసిన సేవలు ఫలితమే నేడు స్టీలుప్లాంట్ లో నిర్వా సితులు ఉపాధి పొందుతున్నారని గాజువాక శాసన సభ్యులు తిప్పలనాగిరెడ్డి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కీర్తిశేషులు పులి బులోకరెడ్డి 15 వర్ధంతి ఆయన కుమారుడు రమణారెడ్డి అధ్యక్షతన నెల్లిముక్కులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు త్వరలోనే కాంస్య విగ్రహం పేదగంట్యాడ కూడలిలో అన్ని పక్షాలను కలుపుకొని ప్రారంభోత్సవనికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు తిప్పల గురు మూర్తిరెడ్డి, దేవన్ రెడ్డి,మహేశ్వర రెడ్డి,యేల్లేటి శ్రీనివాసరావు, గొందేసి సత్య రావు,మర్థపుడి పరదేసి ,,బసా సాదురెడ్డి, ప్రబాకరరెడ్డి,అప్పలరెడ్డి,నెల్లి అప్పలరాజు, కీలని ముసలయ్య, దొమ్మేటి అప్పారావు,కార్పొరేటర్లు కాకి గోవిందరెడ్డి, గంధం శ్రీనివాస్, దల్లి రమణారెడ్డి ,పులి రాము,మొల్లి అప్పారావు, ,గొందేసి నాగిరెడ్డి తదితరులు పాల్గొని బులోకరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించారు.

ఆదానితో కుమ్మక్కై భూముల దోపిడీకి యత్నిస్తున్న వైసీపీ నేతలు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి నజీర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆదానితో వైసిపి నేతలు కుమ్మక్కై విశాఖలో విలువైన భూములు దోపిడీకి కోరుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ అన్నారు. టీడీపీ విశాఖ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నజీర్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అదాని డేటా సెంటర్ కి టిడిపి హయాంలో విశాఖ విజయనగరంలో కలిపి, 489. ఎకరాలు కేటాయించిందని, ఉపాధితో పాటుగా, పెట్టుబడులు వచ్చేలా నిబంధనలతో కూడిన ఒప్పందం చేసిందని, వైసిపి ప్రభుత్వం వచ్చాక జీవోలు జారీ చేస్తూ, ముందు కేటాయించిన భూములను వెనక్కి తీసుకుందన్నారు. అదే అదా నీ డేటా సెంటర్ కు జీవోలు,5,3,1 జారీ చేస్తూ, తక్కువ ధరకు , మధురవాడలో 130 ఎకరాలు కట్టబెట్టిందన్నారు. ఇప్పుడు ఆదాని దగ్గర నుండి, వైజాగ్ టెక్ పార్క్ పేరుతో ప్రభుత్వ పెద్దలకు చెందిన మనుషులే మళ్లీ దీని దక్కించుకున్నారన్నారు. ఎలాంటి ఉపాధి నిర్మాణాలు చేపట్టకుండానే ప్రభుత్వం సేల్ డీడ్ చేసిందని, ఇప్పుడు ఆదానితో కలిసి ఆ భూములు దోచుకోవడానికి, ప్రభుత్వం పన్నాగాలు వేసిందన్నారు. ఈ మీడియా సమావేశంలో మొహమ్మద్ నజీర్ తో పాటు పొడుగు కుమార్ , కోనేటి సురేష్, మేక సత్యకిరన్, మొర్తా రాజారావు, నదిగట్ల శంకర్ రావు పాల్గొన్నారు.

జగనన్న కోలనీ నిర్మాణం వేగవంతం చేయండి

జీవీఎంసీ కమిషనర్ పి రాజా బాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జగనన్న కోలనీ నిర్మాణం వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆయన ఆనందపురం మండలం గిడ్డిజాల-3 లో జగనన్న కోలనీ లే-అవుట్ లో నిర్మిస్తున్న ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా గిడ్డిజాలలో 57.41 ఎకరాలలో 2098ప్లాట్లను అభివృద్ధి చేసి ఇళ్ళు నిర్మించేందుకు పనులు మొదలు పెట్టామని, మొదటి దశలో 1340 ఇళ్ళు నిర్మించడం జరుగుతుందని, వీటి ప్రాజెక్ట్ ఖరీదు రూ.24.12 కోట్లని, ఒక్కొక్క యూనిట్ 340 చ. అ. ప్లింత్ ఏరియాలో నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వీటిలో 840 ప్లాట్లకు పునాదులు వేయడం జరిగిందని, మిగిలినవి త్వరలోనే వేస్తామని తెలిపారు. జగనన్న ఇళ్ళు ఒక ఫ్యామిలీ నివాసం వుండే విధంగా బెడ్ రూము, హాలు, కిచెన్, బాత్రూం, వరండా ఉంటాయని తెలిపారు. పనుల నాణ్యతలో రాజీలేకుండా పనులు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను, సంభందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌళిక వసతులైన ఫ్లడ్ లైట్లు, మంచినీరు, 5 సంపులు, వాచ్మెన్ గది లాంటి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, కార్యనిర్వాహక ఇంజినీరు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, సహాయక ఇంజినీరు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించే వరకు అధికారులు రావద్దు

విశాలాంధ్ర - రాంబిల్లి : జెట్టీ నిర్మాణం చేపట్టి, తమ సమస్యలు పరిష్కారించాలని లేదా నేవీ సబ్ గేట్లు తెరచి శారదా నది ద్వారా సముద్రములో చేపల వేటకు ఆధార్ కార్డు ఆధారంగా అనుమతులైనా ఇవ్వాలని అప్పటి వరకు ప్రతి కుటుంబానికి జీవనభృతినైనా కల్పించాలని శనివారం నాటికి 34వ రోజుకు చేరుకున్న నేవీ నిర్వాసితులు ఆందోళనా శిబిరంలో పెద్ద ఎత్తున నినాదించారు.ఆనాడు నేవి నిర్మాణం చేపడితే అన్ని రకాలుగా ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటుగా ఉపాధి దొరుకుతుందని దానితో పాటుగా మేము చేసిన డిమాండ్లను నెరవేరుస్తామని అధికారులు, నాయకులు చెప్పిన మాటలు నమ్మినందుకు నేడు రోడ్డుపై 34 రోజులుగాఆందోళనలు చేయాల్సి వచ్చిందన్నారు. ప్రతి అధికారి వచ్చి ఈ ప్రాజెక్టుకోసం ఎంతో గొప్ప చెపుతున్నారని, ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగాలు చేసి నిర్వాసితులమైన మాకోసం ఆలోచించేవారు లేకపోయారని నిర్వాసితులు వాపోయారు. ఎన్ని కష్టాలు ఎదురైనా మాకు న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని నిర్వాసితులు తెగేసి చెప్పారు. శనివారం నాడు నిర్వాసితుల ఆందోళన శిభిరంను ఫిషరీష్ జేడీ లక్షణరావు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. జిల్లా కలెక్టర్ మీ సమస్యలు పట్ల సానుకూలంగా ఉన్నారని, కొన్ని సమస్యలైనా పరిష్కరిస్తారని, మీతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని, మీరు అర్థం చేసుకొని ఆందోళన విరమించి అధికారులకు సహకరించాలని నిర్వాసితులను కోరారు. దీంతో ఆగ్రహించిన నిర్వాసితులు మీరు ఏమి న్యాయం చేశారని ఆందోళన విరమించమటున్నారని, మీ మాటలు నమ్మి మోసపోయే ప్రశక్తిలేదని, మీరు ఇటువంటి మాటలు చెప్పడానికైతే ఆందోళన శిబిరం వద్దకు రావద్దని, మాకు న్యాయం చేసిన తరువాతే ఇక్కడికి రావాలని ఆవేదనతో బిగ్గరగా చెప్పడంతో ఫిషరీస్ జేడీ మాట్లాడకుండా వెనుతిరుగారు. ఈ కార్యక్రమంలో 8 గ్రామాల జేయేసీ పెద్దలు, పెద్దఎత్తున నేవీ నిర్వాసితులు ఉన్నారు.

తానా ఆధ్వర్యంలో 9 నుంచి దివ్యాంగుల క్రికెట్ పోటీలు

పోటీల పోస్టర్ ఆవిష్కరించిన గీతం అధ్యక్షుడు శ్రీభరత్

విశాలాంధ్ర - మధురవాడ : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో గీతం వేదికగా డిసెంబర్ 9 నుంచి 13 వతేదీ వరకు దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న వీల్ ఛైర్ సౌత్ ఇండియా క్రికెట్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తానా ఫౌండేషన్ క్రీడా విభాగం కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డతెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ శనివారం తేది.03.12.2022న ఆవిష్కరించారు. దివ్యాంగులలో క్రీడస్ఫూర్తిని నింపడానికి ఈతరహ పోటీలు ఉపకరిస్తాయని అభినందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ వీల్ ఛైర్ అండ్ డిజెబిలిటీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ బెంజిమన్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రుక్మాకర రావు, కార్యదర్శి రామన్ సుబ్బారావు మాట్లాడుతూ గీతం క్రికెట్ స్టేడియంలో జరిగే పోటీలకు దక్షిణ భారత దేశంలోని కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా దివ్యాంగ క్రికెటర్లు హజరవుతున్నారని వెల్లడించారు. బిసిసిఐ కి అనుబంధంగా గల భారత వీల్ ఛైర్ క్రికెట్ అసోసియేషన్ తదితర సంస్థల సహకారంతో తొలిసారిగా విశాఖలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులను ప్రోత్సహించడానికి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి క్రీడాకారులకు వసతి సధుపాయాలను, అంతర్జాతీ క్రికెట్ స్టేడియం ను ఉచితంగా ఇవ్వడం పట్ల గీతం విశ్వవిద్యాలయానికి తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, వ్యవస్థాపక ఛైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ, ట్రస్టీ రవి సామినేని అభినందించారు. కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరక్టర్ అరుణ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ అభిమాతో ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో వైఎస్ఆర్ బీమా ఆర్థిక భరోసా ఇస్తుందని స్థానిక ఎంపీపీ కే రాంబాబు అన్నారు ఇటీవల కాళ్ళ నాయుడు కాళ్ళ సన్యాసినాయుడు పోతల అకాలంగా మరణించారు వీరికి వైయస్సార్ బీమా పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ముగ్గురికి మూడు లక్షల రూపాయలు మంజూరు అయింది ఈ సందర్భంగా మద్ది సచివాలయ ప్రాంగణంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి 10000 చొప్పున ముగ్గురికి 30 వేల రూపాయలు అందించారు మిగిలిన 90000 బ్యాంకు ఖాతాలో వేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బి.సత్యనారాయణ బి ఎర్రి నాయుడు తదితరలు పాల్గొన్నారు

ఫిజియోథెరపీని వైద్యుడిని నియమించాలి

విశాలాంధ్ర - పద్మనాభం : భవిత కేంద్రానికి ఫిజియోథెరపీ వైద్యుడు లేక దివ్యంగా విద్యార్థులకు చెందిన తల్లిదండ్రులు పలు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యున్ని నియమించాలని కోరారు మండల కేంద్రమైన పద్మనాభం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న మండల భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్జీవో శివరాణి పాల్గొని ప్రసంగించారు ప్రస్తుత ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు ఎటువంటి లోటుబాటులో లేకుండా బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు దీనిలో భాగంగానే అంగన్వాడీ కేంద్రాలు దివ్యాంగులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో వారి జీవితాల్లో వారికి ఎటువంటి లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు దివ్యాంగ పిల్లలకు చెందిన తల్లిదండ్రులు పిల్లల పట్ల చొరవ చూపి చూపించి భవిత కేంద్రానికి ప్రతిరోజు తీసుకుని రావాలన్నారు అటువంటివ్పుడే పిల్లలకు ఏలుటుపాట్లు ఉన్నా వాళ్లకి లేనట్లే అని అన్నారు వారి పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకుంటే భవితి కేంద్రంలో పనిచేసే సిబ్బంది కేరు తీసుకుంటున్నారు ఈ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు.

65వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : విద్యా వ్యాప్తికి రాష్ట్ర ప్రభు త్వం ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుందని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. వార్డులోని బీసీ రోడ్డు, భానోజీ కోలనీ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలలో మధ్యాహ్న భోజనం రుచి చూసారు. పిల్లలకు పెట్టే భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక భవనంలో కొనసాగుతున్న పాఠశాలకు శాశ్వత భవనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రెండు అంతస్థుల భవనం నిర్మించి అందులో పాఠశాల, సామాజిక భవనంతో పాటు అంగన్వాడీ కేంద్రం కొనసాగేలా ప్లాన్ సిద్ధం చేశామన్నారు.నిధులు మంజూరైతే పనులు ప్రారంభి స్తామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత భవనానికి నోచుకోని పాఠశాలకు త్వరలోనే సొంత భవనం సాకారం అవుతుంది అని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, అంగన్వాడీ నిర్వాహకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు.

నగరం నుండి భారీ స్థాయిలో పందులు తరలింపు, కాల్చివేత

విశాలాంధ్ర వార్తతో మధురవాడలో చర్యలు

విశాలాంధ్ర - పీఎం పాలెం : నగర పరిశుభ్రతను, ప్రజల ఆరోగ్యం దృష్టిలో వుంచుకొని జీవిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు నగరంలో పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా నగరం నుండి సుమారు 1000 పందులను తరలించారని అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు రావు ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికలలో వచ్చిన వార్తలు కు స్పందించారు. శనివారం నగరంలోని వివిధ జోన్ల పరిధిలో ఎఎంఓహెచ్ డాక్టర్ ఎస్. కిషోర్, డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాల ద్వారా పందుల నిర్మూలనకు డ్రైవ్ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా నగరం నుండి పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా పెద్ద ట్రాలీ వాహనంలో పందులను నగరం నుండి బయటకు తీసుకొని వెళ్ళారని అదనపు కమిషనర్ తెలిపారు. కొంత మంది పందుల పెంపకం దారులకు ఎన్ని పర్యాయాలు హెచ్చరించినప్పటికీ తమ పందులను తొలగించనందున శనివారం ప్రత్యేక డ్రైవ్ ద్వారా 185 పందులను కాల్చి చంపామని తెలిపారు. అదేవిధంగా పజలకు అసౌకర్యం కలిగించే పందుల నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా భావించి వాటిని నిర్మూలిస్తున్నామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామని పెంపకం దారులను హెచ్చరించారు. పందుల నిర్మూలనలో జివిఎంసి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, గన్ మెన్లు రాము, దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-రాంబిల్లి/యలమంచిలి : ఆధునిక సాంకేతి పరిజ్ఞానంతో జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ద్వారా ఎంతో ప్రజలను ప్రయోజనం కలిగిందని ఎమ్మెల్యే యూ. వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. శనివారం యలమంచిలి మున్సిపాలిటీ సోమలింగా పాలెం,రాంబిల్లి మండలం కొత్తూరులో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు పత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి రాజు మాట్లాడుతూ డ్రోన్లు, కంటిన్యూయస్లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్లు, జీఎన్ఎస్ఎస్ రోవర్స్ వంటి అత్యాధునిక సర్వే సాంకేతిక పరికరాలను ఉపయోగించి ఈ సమగ్ర రీసర్వేని దేశంలోనే ప్రారంభించిన మొట్ట మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఈ భూ హక్కు పత్రం అందించడం ద్వారా భూ యజమానులకు హక్కు భద్రత కల్పించ వచ్చునన్నారు.ఈ సందర్భంగా చక్కనైనటువంటి ప్రణాళికలతో సిబ్బందితో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టినందుకు రాంబిల్లి ఎమ్మార్వో పి.భాగ్యవతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ యలమంచిలి మున్సిపాలిటీ,రాంబిల్లి ప్రభుత్వ అధికారులు,ఎంపిపి బి.గోవింద్,కౌన్సిలర్లు కె.లక్ష్మీ, సత్తిబాబు, సంతోష్, శ్రీను,కొత్తూరు గ్రామ సర్పంచ్ ,మాజీ సర్పంచ్,రాంబిల్లి వైసిపి మండల కన్వీనర్ పి.కిషోర్, మాజీ కన్వీనర్ శ్రీనుబాబు, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము,కర్రి శివ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై ఉన్నతాధికారులతో నగర మేయర్, కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జీవిఎంసి ప్రధాన కార్యాలయంలోనే ఆమె ఛాంబర్లో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్ వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, అదరపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు లతో కలిసి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నేవీ ఫ్లీట్ రివ్యూ ఏర్పాట్లలో జీవిఎంసి పాత్ర పైన, టిడ్కో హౌసింగ్ నిర్మాణము, టిడ్కో చెక్కులు, జగనన్న కాలనీల నిర్మాణం, వార్డులోని ప్రజల సమస్యలు, మౌళిక వసతులు మొదలగు అంశాలపై మేయర్ అధికారులతో చర్చించారు. నేవీ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం తోపాటు పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులు పక్కాగా నిర్వహించాలని, అలాగే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా చూడాలని, మౌళిక వసతులు, పందుల నిర్మూలన, పశు సంరక్షణ, వీధి కుక్కల నియంత్రణ, పారిశుద్ధ్యం తదితర పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

శాశ్వత ధృవపత్రం అందజేత

విశాలాంధ్ర - మల్కాపురం : హిందూస్తాన్ షిప్ యార్డ్‌లో 2020 ఆగష్టు 1 న జరిగిన క్రేన్ ప్రమాదం లో చనిపోయిన సత్తిరాజు కుటుంబ సభ్యులలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వమని యాజమాన్యం ను పలుమార్లు గుర్తింపు యూనియన్ (యునైటెడ్ ఫ్రంట్) డిమాండ్ చేసినప్పటికి సత్తిరాజు భార్య లలిత కుమారి గారికి ఎల్ సీరీస్ గా ఉద్యోగం ఇచ్చారు. అప్పటి నుండి గుర్తింపు యూనియన్ పలు మార్లు సదరు ఉద్యోగిని రెగ్యులర్ చేయమని దపదపాలుగా డిమాండ్ చేస్తూ వస్తోంది. జూలై 19, 2022 తేదీన జరిగిన ప్రమాదం లో మరొక ఎల్ సీరీస్ ఉద్యోగి అప్పలరెడ్డి చనిపోయినపుడు గుర్తింపు యూనియన్ (యునైటెడ్ ఫ్రంట్) ఆధ్వర్యంలో యావత్ షిప్ యార్డ్ ఉద్యోగులు చేసిన ఒక్కరోజు మెరుపు సమ్మె తో దిగొచ్చిన యాజమాన్యం అప్పలరెడ్డి కుటుంబములో ఒకరికి మరియు సత్తిరాజు గారి భార్య లలిత కుమారి కూడా రెగ్యులర్ ఉద్యోగం ఇస్తామని అంగీకరిస్తూ లెటర్ ఇవ్వడం జరిగింది. దానిఫలితంగా ఈరోజు షిప్ యార్డ్ లో ఎల్ సీరీస్ గా పనిచేస్తున్న సత్తిరాజు భార్య లలిత కుమారికి గుర్తింపు యూనియన్ (యునైటెడ్ ఫ్రంట్) సమక్షంలో జనరల్ మేనేజర్ గారు పెర్మినెంట్ చేస్తూ ధ్రువ పత్రాన్ని అందజేశారు. అలాగే అప్పలరెడ్డి కుటుంబ సభ్యులు ఇస్తే వారికీ కూడా ఇదే విదంగా పెర్మినెంట్ ఉద్యోగం ఇస్తామని తెలియజేసారు.ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ నాయకులు షిప్ యార్డ్ చైర్మన్ హేమంత్ ఖత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి సారే సమర్పణ

విశాలాంధ్ర - వన్ టౌన్ : శ్రీ కనకమహాలక్ష్మికి అమ్మవారికి సారె సమర్పణ ?? తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి (శ్రీ మహాలక్ష్మికి) బ్రహ్మోత్సవాలలొ ఆనవాయితీగా పద్మశాలీలు ఏ విధంగా అయితే శ్రీ పద్మావతి అమ్మవారికి సారె సమర్పణ చేస్తారొ అదేవిధంగా ఈ సంవత్సరం బురుజుపేటకు చెందిన శ్రీ పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం వారు మార్గశిర మాస ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి సారే చీర సమర్పించడం జరిగింది ఈ సంవత్సరం ఆలయ ఈవో కే శిరీష సహకారంతో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి చీర పసుపు కుంకుమ పువ్వులు గాజులు వివిధ రకాల స్వీట్లు అరటి పండ్లు సారెగా ఆలయం తరుపున ఆలయ ఏఈవో వి రాంబాబుకి అందజేయడం జరిగింది అనంతరం అమ్మవారికి నివేదించిన అరటి పళ్ళు స్వీట్లను భక్తులకు పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కొప్పల రామ్ కుమార్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, పి రాజారావు, టీ వెంకటేశ్వరావు, కే వెంకటేశ్వరరావు, బి పి ఎస్ కళ్యాణి, కె పద్మ, ఏ హేమలత, వి గాయత్రి ఫణి కుమారి పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

"రోటరీ విస్టా ఇన్స్టిట్యూట్" ఆధ్వర్యంలో ఈనెల 11న "10కె రన్"

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహిళ అభ్యుదయం కోసం వారి సాధికారత కొరకు "రోటరీ విస్టా ఇన్స్టిట్యూట్" ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన "10కె రన్" నిర్వహిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు తెలిపారు. శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో "10కె రన్"కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళల అభ్యుదయానికి వారి సాధికారతకు, అక్షరాస్యతను పెంచుటకు "రోటరీ విస్టా ఇనిస్ట్యూట్" ఆధ్వర్యంలో "రన్ టు రీడ్" కార్యక్రమం ఈనెల 11వ తేదీన ఆదివారం కాళీమాత గుడి నుంచి జోడిగుళ్ళపాలెం వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో వివిధ కాలేజీల విద్యార్థులు, ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ నుంచి దాదాపు పది వేల మంది పైనే పాల్గొంటారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, రోటరీ క్లబ్ చైర్మన్ కిషోర్ కుమార్, ఓలి వన్నన్, జి జి వలస రాజు, సురేఖా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ మరియు స్టేట్ కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు మహిళలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - వి.మాడుగుల : స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి, జిడి కానిస్టేబుల్ , ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు మహిళలకు శారీరక ధారుఢ్య పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభించడం జరిగిందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు. సెంట్రల్ కానిస్టేబుల్ కొరకు పదవ తరగతి అర్హతతో 18 సంవత్సరాలు నిండి, 157 సెంటీమీటర్ల ఎత్తు కలిగినటువంటి మహిళలు అర్హులని, ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ కొరకు ఇంటర్మీడియట్ అర్హతతో 18 సంవత్సరాలు నిండి,152 సెంటీమీటర్ల ఎత్తు కలిగినటువంటి మహిళలు అర్హులని ఆసక్తి కలిగిన అభ్యర్థులు గణేష్ డిఫెన్స్ అకాడమీ సంస్థను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. గమనిక: కేవలం శారీరక ధారుఢ్య పరీక్షల కొరకు మాత్రమే శిక్షణ ఇవ్వబడును సంప్రదించవలసిన నెంబర్లు 9642081090, 9390143949.

భారీ భద్రత నడుమ నేడు నేవీ డే వేడుకలు

రాష్ట్రప్రతి, రక్షణ శాఖ మంత్రి, గవర్నర్ రాక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా డిసెంబర్ 4 తేదీ విశాఖ సాగర తీరంలో నావిక దళ విన్యాసాలు జరగనున్నాయి ఈ విన్యాసాలను రాష్ట్రపతి ద్రౌపతి మూర్మ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరి చందన్ రాక నేపథ్యంలో నగరంలో భారీ భద్రత ఏర్పాట్లను చేశారు. ముఖ్యంగా బీచ్ లో పోలీసు బందోబస్తు అధికంగా ఏర్పాటు చేశారు. ఆదివారం కావడం, నేవీ డే విన్యాసాలు జరగడంతో లక్షలాదిమంది ప్రజలు విన్యాసాలు తిలకించేందుకు బీచ్ రోడ్డుకు వచ్చే అవకాశం ఉండడంతో అడుగడుగునా పోలీసులు ట్రాఫిక్ కాంక్షలు విధిస్తూ పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తుకు గత నాలుగు రోజుల క్రితమే వచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డిసిపి లు, ఏసీపీ లు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

గుండె పోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - రావికమతం : తాటిపర్తి శివారు గిరిజన గ్రామంలో టీచర్ గా పనిచేస్తూ ఆ గ్రామాన్ని సొంత గ్రామంగా బావించి రామాలయం నిర్మించడమే కాక ఏటా అక్కడి బాలలకు ఎన్నెన్నో సేవలందించిన రామకృష్ణ మాస్టారు (58) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో విశాఖలో మృతి చెందారు. మూడేళ్ల క్రితం తాటిపర్తి గ్రామం పాఠశాలకు వచ్చిన ఆయన సౌమ్యుడు అంకిత భావంతో విదులు నిర్వర్తించే వారు. స్వతహాగా రామభక్తుడు అయిన ఆయన ఆ గ్రామ గిరిజనులకు ఖాళీ సమయంలో రామాయణాన్ని వివరించే వారు. నిత్యం రామనామాన్ని జపిస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని వివరించేవారు. అలాగే ఆ గ్రామ గిరిజనుల కోరిక మేరకు తన సొంత నిధులతో రామాలయాన్ని నిర్మించారు. ఆ ఆలయంలో శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలను ప్రతిష్టించారు. అలాగే ఆ గ్రామ విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు ఉచితంగా అందించే వారు. అలా ఆ గ్రామస్తులకు సొంత మనిషిగా గిరిజనుల మనస్సుల్లో స్థానం సంపాదించారు.పెన్నులు ఉచితంగా అందించే వారు. అలా ఆ గ్రామస్తులకు సొంత మనిషిగా గిరిజనుల మనస్సుల్లో స్థానం సంపాదించారు.

విశాఖలో హఠాన్మరణం:

రామకృష్ణ మాస్టారు స్వగ్రామం విశాలాక్షినగర్ (విశాఖ) శనివారం తెల్లవారుజామున తీవ్రమైన గుండెపోటు వచ్చి మృతి చెందారని అతని కుటుంబీకులు ఇక్కడికి సమాచారం అందించడంతో తాటిపర్తిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. మాస్టారు చివరి చూపు చూసేందుకు మండలం నుంచి పలువురు ఉపాధ్యాయులు విశాఖ వెళ్తుండటంతో ఆ గ్రామం నుంచి కూడా పలువురు గిరిజనులు విశాఖ వెళ్లారు. మృతునికి భార్య ద్దరు పిల్లలు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో యువతే ప్రధాన భూమిక పోషించాలి..!

విశాలాంధ్ర - భీమిలిపట్నం : యోగి జన్మదిన వేడుకల్లో టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడతెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు 36వ జన్మదిన వేడుకలు భీమిలి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు సమక్షంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా భీమిలి ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు హాజరయ్యారు. పెంటపల్లి యోగీశ్వరరావుని శాలువ, పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజబాబు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో యువతే ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. యావత్ రాష్ట్రం అంతా నారా చంద్రబాబు నాయుడు పాలన కోసం ఎదురు చూస్తుందని అన్నారు. అందుకోసం ఇప్పటినుండే ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు. గంటా నూకరాజు మాట్లాడుతూ పెంటపల్లి యోగీశ్వరరావు తెలుగుదేశం పార్టీ పటిష్టకు ఎనలేని కృషి చేశారని అన్నారు. అను నిత్యం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతీ కార్యకర్తకు అండగా ఉండే నైజం ఆయనదని అన్నారు. రానున్న రోజుల్లో యోగి రాజకీయాల్లో, వ్యాపార రంగంలో తనదైన శైలిలో రాణించాలని, అంచెలంచెలుగా ఎదిగి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్, యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ సక్రటరీ కొక్కిరి అప్పన్న, యువత ప్రధాన కార్యదర్శి కంచెర్ల కామేష్, సీనియర్ నాయకులు గండిబోయిన పాలరాజు, డింగి సత్యనారాయణ, వాడమొదలు రాంబాబు, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, సత్తరవు చిన్న, లక్ష్మణరావు, కొండ, దేవుళ్ళు తదితరులు పాల్గన్నారు.

విజయవాడలో జరిగే బీసీ గర్జనకు తరలిరండి

విశాలాంధ్ర - మునగపాక : ఈనెల 7న విజయవాడలో జరిగే బీసీ గర్జన సభను విజయవంతం చేయడానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు,పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జులు,వైసిపి నేతలు కార్యకర్తలు భారీస్థాయిలో తరలి రావాలని మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి అచియ్యనాయుడు పిలుపు ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణ మూర్తి రాజు(కన్నబాబు రాజు), జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న బస్సుల్లో 6వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరుతున్నాయని అయన తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.